జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 10-1-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 215 పేజీలు: 4 వెల : రూ.7


# మైన్స్‌లో.. వసూల్ రాజా



- ✻ ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల నుంచి నెలవారీ మామూళ్ల వసూలు
- ✻ గ్రానైట్, కంకర క్వారీల నుంచి ఆయనకే ముడుపులు
- ✻ కార్యాలయంలో పంపిణీ బాధ్యతంతా ఆయనదే
- ✻ గత కొన్నేళ్లుగా కార్యాలయంలో పాతుకుపోయిన అధికారి
- ✻ ఏ ప్రభుత్వం వచ్చినా మనోడిదే పెత్తనం
- ✻ అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకోవడంలో దిట్ట
- ✻ మనోడి వసూళ్లపై సీఎం పేషీకి, ఉన్నతాధికారులతో పాటు ఏసీబీకి కొందరు ఫిర్యాదు
- ✻ కార్యాలయంలోనూ వసూల్ రాజాపై కొందరు గుర్రు

**శ్రీకాకుళం క్రైం, జనవరి 9 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని మైన్స్ కార్యాలయంలో ఓ అధికారి గత కొన్నేళ్ల నుంచి పాతుకుపోయాడు. ఈ శాఖలో తన విధులు తప్పా మిగతావన్నీ చేస్తూ ఉంటాడు. ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్లు, గ్రానైట్, కంకర క్వారీల నుంచి నెలనెలా ముడుపులు వసూళ్ల బాధ్యత మనోడిదే.. అయితే కార్యాలయం నుంచి మాత్రం కదలడు.. మనోడిపైన అధికారులు ఉన్నప్పటికీ క్వారీల యజమానులు, ఇసుక రీచ్‌ల నిర్వాహకులు మనోడి వద్దకు రావాల్సిందే... నెలవారీ మామూళ్లు ఇవ్వాల్సిందే.. మనోడే కార్యాలయంలో చిన్న తలకాయి నుంచి పెద్ద తలకాయి వరకూ పంచుతా వుంటాడట. మనోడికి మామూళ్లు ఇస్తే చాలు.. అక్రమాలన్నీ సక్రమాలు అయిపోతాయి. ఎవరైనా ఇవ్వకుండా కాలయాపన చేసినా, ఇవ్వనని మొండికేసినా.. ఆ ఇసుక రీచ్‌గాని, క్వారీ గాని నిలిచిపోవాల్సిందే.. ఏ ప్రభుత్వం వచ్చినా మనోడిదే పెత్తనం.. అధికారంలో ఉన్న నేతలను ప్రసన్నం చేసుకోవడంలోనే దిట్ట.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక వ్యాపారాన్ని కాంట్రాక్టర్లకు అప్పగించాక.. శ్రీకాకుళం జిల్లాలో అనధికారికంగా పెద్ద ఎత్తున ఇసుకను నదుల్లో తవ్వేశారు. నిబంధనలు పాటించిన దాఖలాలు లేవు. మైన్స్ అధికారులు కూడా అటువైపుగా కన్నెత్తి చూసే ధైర్యం చేయలేదు. ఈ వసూల్ రాజా మాత్రం కాంట్రాక్టు తీసుకున్న సంస్థతో మంచి సంబంధాలు పెట్టుకున్నాడు.. వారి నుంచి కూడా పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకున్నాడు. ఇక టెక్కలి, మెళియాపుట్టి, సారవకోట తదితర మండలాల నుంచి గ్రానైట్ సంస్థల నుంచి కూడా మనోడే వసూళ్లు చేస్తుంటాడు. గ్రానైట్ క్వారీల్లో ఏ మేరకు తవ్వకాలు జరుగుతున్నాయన్నది క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాల్సిన అధికారి కేవలం మొక్కుబడిగా పరిశీలనలు చేస్తున్నాడు. కేవలం కలెక్షన్ కోసమే ఆయా క్వారీలకు కారులో రాకపోకలు చేస్తుంటాడు. తమకు మంచి ఆదాయం తెస్తున్నందున కొందరు అధికారులు కూడా సైలెంట్ అవుతున్నారు.

### వసూల్ రాజాపై.. ఏసీబీ కన్ను..

శ్రీకాకుళం మైన్స్ శాఖలో అవినీతికి పాల్పడుతున్న అధికారిపై కొందరు ఏసీబీకి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ఆయన ఆస్తులు, ఆదాయంపై కూడా అధికారులు ఆరా తీస్తున్నట్టు సమాచారం. కార్యాలయంలో అంతా తానై అన్నట్టు వ్యవహరిస్తున్న ఈ అధికారిపై కార్యాలయంలో కొందరు గుర్రుగా ఉన్నారు. తాము కష్టపడి పనిచేస్తే మనోడు మొత్తం దోచేస్తున్నాడని మండిపడుతున్నారు. దీంతో ఈ వసూల్ రాజా తెగ ఫీలైపోతున్నాడట. అందరికీ ఆదాయాన్ని తెచ్చిపెడుతుంటే తనపైనే ఫిర్యాదు చేస్తారా అని ఇటీవల మనోడు ఫైర్ అయ్యాడట. తనకు ఉన్నతాధికారులు, అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయని, తనను ఎవరేం చేయలేరు అన్న ధీమాతో ఉన్నాడు. గతంలో మనోడిపై పలు పత్రికల్లో కూడా కథనాలు వచ్చాయి.

'శ్రీకాకుళం మైన్స్‌లో కలెక్షన్ బాస్ అక్రమాలపై 'జాతీయ వార్త'లో సమగ్ర కథనం వెలువడనుంది. ఏయే గ్రానైట్, కంకర క్వారీలు, అనధికార ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల నుంచి నెలవారీ మామూళ్లు ఎంతెంత వస్తుంది.. వసూలు చేస్తున్నది ఎవరు? సాక్ష్యాధారాలతో త్వరలో మరో కథనం..

# ఎమ్మెల్యే సార్.. మీరు సూపర్!

- ✻ చెట్ల కొమ్మలతో నిండిపోయిన పాలకొండ రోడ్డు
- ✻ 24 గంటల్లో వాటిని తొలగించేలా కృషి చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్
- ✻ హర్షం వ్యక్తం చేసిన వ్యాపారులు, ప్రయాణికులు



**శ్రీకాకుళం, జనవరి 9 (వార్త):** నగర సుందరీకరణలో భాగంగా డే అండ్ నైట్ జంక్షన్ నుంచి ఏడు రోడ్ల కూడలి వరకూ పాలకొండ రోడ్డులోని డివైడర్ మధ్యలో వేసిన చెట్లను మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకూ యంత్రాలతో తొలగించారు. వాటిని రోడ్డుపైనే పడవేయడంతో పండగ సమయంలో ఇదేం పని అని అన్ని వర్గాల ప్రజలతో పాటు వ్యాపారులు, ప్రయాణికులు విమర్శలు గుప్పించారు. బుధవారం ఈ రోడ్డులో ట్రాఫిక్ కూడా నిలిచిపోయిన విషయం తెలిసిందే. నగరపాలక సంస్థ అధికారులపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని విశాఖ పర్యటనకు వెళ్లి ఎమ్మెల్యే గొండు శంకర్ ఈ విషయం తెలుసుకుని హుటాహుటిన శ్రీకాకుళం నగరానికి వచ్చి పాలకొండ రోడ్డులో చెట్ల కొమ్మలు లేకుండా తగు చర్యలు చేపట్టారు. నగరపాలక సంస్థ, జిల్లా పోలీసు శాఖ అధికారులతో సంప్రదించి గురువారం ఉదయం నాటికి ఈరోడ్డులో ఒక్క కొమ్మ కూడా లేకుండా చర్యలు చేపట్టారు. గంటల వ్యవధిలో తగు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే గొండు శంకర్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. ఇటు వ్యాపారులు, అటు ప్రయాణికులతో పాటు స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# కాశీబుగ్గలో ఎస్పీ గ్రీవెన్స్ నేడు రద్దు



**పలాస, జనవరి 9(వార్త):** కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో ప్రతి శుక్ర వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కార కార్యక్రమం (మీకోసం) రద్దు చేసినట్టు జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పోలీసు కాని స్టేబుళ్ల రిక్రూట్‌మెంట్ కొనసాగుతున్న దృష్ట్యా ప్రజా ఫిర్యాదుల స్వీకరణ నిర్వ హించడం లేదన్నారు. కాశీబుగ్గ పరిసర ప్రాంత ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కార కార్యక్రమానికి కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌కు రావద్దని ఆయన సూచించారు.

# గ్రామీణ యువతకు 'ఉపాధి' శిక్షణ




**-కేవీఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ షేక్**

**మందస, జనవరి 9(వార్త):** గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగులను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు ఖాదీ, గ్రామీణ పరిశ్ర మల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ షేక్ తెలిపారు. బహడపల్లి సచివాల యంలో వెలుగు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మా రావు ఆధ్వర్యంలో జర్జంగి జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సౌజ న్యంతో ఏర్పాటు చేసిన యువతకు ఉచిత మొబైల్ రిపేరింగ్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 30 రోజుల పాటు శిక్షణ అందించడంతో పాటు స్వయంఉపాధికి రుణ సౌకర్యం పీ.ఎం. ఈ.జీ.పి. పథకం ద్వారా వర్తింపజేస్తామన్నారు. కార్యక్రమంలో జిఎంఆర్ ప్రోగ్రాం మేనేజర్ నాగరాజు, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్స్ రామారావు, నాగేశ్వరరావు, మణికంఠ వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు, వివోఏలు శశిరేఖ, మాధవ్, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రికి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే శంకర్

**శ్రీకాకుళం, జనవరి 9(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుఅభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ తన సహచర శాసనసభ్యులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ను ఘనంగా ధన్యవాదాలు తెలిపి వీడ్కోలు పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తానని , సభ విజయవంతమైనందుకు సంతోషంతో ప్రసంగం అనంతరం వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్‌ను పరిచయం చేసినప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిరునవ్వుతో అభివాదం చేశారు.



# ఏఐసీసీటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి



**పలాస, జనవరి 9(వార్త):** ఢిల్లీలో జరిగే ఏఐసీసీటీయూ 11వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పలు కార్మిక సంఘాలు పిలుపుని చ్చాయి. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో జరిగే ఈ మహాసభల కరపత్రాలను గురువారం బొడ్డపాడులో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘా ల నాయకులు మాట్లాడుతూ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, అన్ని విధాలా సహకారం అందించాలని పిలుపుని చ్చారు. భారత ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలు అనుసరిచి కార్మికవర్గంపై దాడిని ప్రారంభించింది. ఈ సవాళ్ళను ఎదుర్కోనేందుకు ఏఐసీసీటీయూ తన యాత్రను ప్రారంభించిం దని తెలిపారు. భారత ప్రభుత్వ చట్టాలు చేసి కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని ఎదుర్కోనేందుకు కేవలం తమ జీతాలు తగ్గిపోయి, బోనస్లు లేకుండా ఎటువంటి సదుపాయాలు కార్మిక వర్గా లకు చేసిందని హెద్దేవ చేసారు. అందో ళనలు చెందే కార్మికులు ఈ పరిస్థితు లకు కారణమైన విధానాలు, ఆ విధానా లను చట్టాలు చేస్తున్న ప్రభుత్వాలను గుర్తించాలి. ఆ చట్టాలను తెస్తున్న బాధల నుండి బయట పడాలంటే కార్మికులు రాజకీయంగా చైతన్యవంతం కావాలని, కేవలం తమ ఉద్యోగపరి ధికి, లేక ఫ్యాక్టరీల పరిధికి పరిమితం కాకుండా బయట ఇతర అన్ని సమ స్యలు, భూమి, ఆత్మ గౌరవం కుల వివ క్షత, ధరలకు వ్యతిరేకంగా పోరాడు తున్న మన సోదరులతో చేతులు కల పాలని పిలుపునిచ్చారు. ఫ్యాక్టరీ 4 గోడల మధ్యకి పరిమితమైన పోరా టాలు బయట జరుగుతున్న పోరాటా లతో మమేకం కావాలి. గత 11 సంవత్సరాల మోడీ పాలనలో కార్మిక వర్గంపై దోపిడి అణిచివేత తారా స్థాయికి చేరుకున్నది. దేశంలో నేడు కార్మికవర్గం తన జీవనంపై, జీవన ప్రమాణలపై, హక్కులపై పెరిగిన ధర లతో, నిరుద్యోగంతో ఎన్నడూలేనంతగా దాడులను ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు కార్మికశక్తిని తగ్గించడం పేరుతో ఉద్యోగాల నుండి తొలగించడం, వేత నాల కోత, వేతనాలు పడిపోవడం, సామాజికసంరక్షణ గాలికి వదిలిపెట్ట డం, మొత్తంగా కాంట్రాక్టీకరణ, దరి ద్రం పెరిగిపోవడం, ఆకలి వ్యాపించి అసమానతలు, అంతరాలు పెరిగిపోతు న్నాయి. పారిశుద్ధ్య కార్మికులు పరిస రాలను పరిశుభ్రంగా ఉంచి, అందరికి ఆరోగ్యాన్ని పెంచిన కార్మికులు సమాజ మిగతా శ్రేణుల నుండి ఈసడింపులకు గురౌతున్నారు. వీరికి ఇవ్వవలసిన జీతభత్యాలు కాంట్రాక్టర్ల దయాదాక్షణా లకు వదిలేయబడ్డాయి. అందుచేత పట్టణ, గ్రామ పంచాయితీ, స్థానిక సంస్థలన్నిటిలో కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి ఆరోగ్యంలో పనిచేసేవారంద రిని పర్మినెంట్ చేయాలి. పారిశుద్ధ్య కార్మికులకు గౌరవప్రదమైన పని పరిస్థి తులు కల్పించాలి. కార్యక్రమంలో బొడ్డ పాడు గ్రామ కార్మిక సంఘ నాయ కులు, లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, కార్యదర్శి కామ్రేడ్ దున్న శ్రీనివాస్, అధ్యక్షుడు పోతనపల్లి కామేశ్వరరావు, పిన్నింటి నాగేశ్వరరావు, కె.లోకనాదం, జగదీష్, అప్పయ్య, రామక్రిష్ణ, యుగంధర్, రాము మేస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



**పొందూరు, జనవరి 9(వార్త):** నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యా శాఖ అధికారి 2 పట్నాన రాజారావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో సచివాలయం 1 మహిళా పోలీస్ మడ్డి లావణ్య ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత , పర్యావరణ పరిరక్షణ , ప్లాస్టిక్ నివారణ తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థిని , విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి హాని కలగడం ద్వారా ప్రకృతి మనుగడ దెబ్బతింటుందని అన్నారు. ప్రతీ ఒక్కరి జీవనశైలి లో ప్లాస్టిక్ వాడకం అలవాటు అయిపోయిందని , ఆ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. ఈ సందర్భంగా మడ్డి లావణ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల్ని వాడేసి అవి బయట పడేయడం వలన పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. ఇటు మన ఆరోగ్యానికి అటు పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ సేకరించి అందజేసిన వారికి పేపర్ బ్యాగ్స్ ,స్టీల్ బాటిల్స్ లను బహుమతులుగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



## సంకల్పం'తో విజయం మీ సొంతం

**పలాస, జనవరి 9(వార్త):** విద్యార్థులు బలమైన సంకల్పంతో శ్రమిస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలరని, ఇందుకు సమయపాలన కూడా అవసరమని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి (డీవీఈవో) ఎస్.తవిటినాయుడు విద్యార్థులతో అన్నారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సంకల్ప్ కార్యక్రమంలో గ్రేడులుగా విభజించిన తీరును ఆయన పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో మాట్లాడుతూ ప్రణాళికాబద్ధ మైన బోధనతో సి, బి గ్రేడుల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కుప్పిలి నరసింహమూర్తి, ఏజీఎంసీ బాడ వెంకటమోహన్, గ్రంథాలయశాస్త్ర అధ్యాపకుడు పి.చిరంజీవులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితున్ని ఆదుకున్న శ్యాంప్రసాద్‌రెడ్డి



**ఇచ్ఛాపురం, జనవరి 9(వార్త):** ఇచ్ఛాపురం తులసమ్మ గుడి సమీపంలో గురు వారం ఉదయం 10 గంటల సమ యంలో స్కూటీ పై ప్రయాణం చేస్తున్న వ్యక్తి ప్రమాదవసాత్తు ఆఛేతనంగా పడి ఉండటం గమనించిన సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి ఆదుకు న్నారు. తలకు, ముఖానికి గాయలై రక్త స్రావంతో రోడ్డుపై పడిఉండటం గమ నించి కౌన్సిలర్ బచ్చు జగన్ రెడ్డి సహ కారంతో బాధితుణ్ణి కార్‌లో ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చి వైద్యం అందించారు. ఆయన ఫోన్‌లో ఉన్న నెంబర్ ఆధారంగా వారి గ్రామస్తులకు (ధర్మపురం) సమాచారం ఇచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## భాష్యంలో సంక్రాంతి సంబరాలు



**పొందూరు, జనవరి 9(వార్త):** పొందూరులోని భాష్యం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. భోగి మంటలను వేశారు. విద్యార్థులు రూపొందించి బొమ్మల కొలువు వీక్షకులను ఆకట్టుకుంది. అరవై రకాల పిండివంటలను తయారు చేశారు. దేవునికై నైవేద్యం సమర్పణ, పాలు పొంగించడం వంటి సంప్రదాయబద్ధమైన ప్రక్రియలను ఏర్పాటు చేశారు. బాల, బాలికల వివిధ వేషధారణలు, సంప్రదాయ నృత్యాలు కనువిందు చేశాయి. సంక్రాంతి పండుగను చూపించే సెట్‌ను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానాచా ర్యులు టి.సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మడ్డువలస నుంచి రబీకి నీరు విడుదల

**వంగర, జనవరి 9(వార్త):** మడ్డువలస జలాశయ పథకం నుంచి 13500 ఎకరాల రబీ సాగుకు నీటిని విడుదలచేశారు. మడ్డువలస ప్రాజెక్టు అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్‌కుమార్ కుడి ప్రధాన కాల్వ ద్వారా 200 క్యూ సెక్కుల నీటిని విడుదల చేశారు. వంగర మండలానికి సంబంధించి ఎడమ ప్రధాన కాల్వ నుండి 996 ఎకరాలకు, కుడి ప్రధాన కాల్వ నుండి అరసాడ గ్రామానికి సుమా రుగా 500 ఎకరాల వరకూ సాగు నీరు అందుతుంది. రేగిడి మండలంనకు చెందిన పలు గ్రామాలకు చెందిన 5039 ఎకరాలు, సంతకవిటి 5965 ఎక రాలు జి సిగడం 1500 ఎకరాలు మొత్తం 13500 ఎకరాలకు సాగు నీరు అందించనున్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# నేడు, రేపు జగనన్న సంక్రాంతి సంబరాలు



**ఆమదాలవలస, జనవరి 9(వార్త):** ఆమదాలవలసలో ఈ నెల 10, 11వ తేదీల్లో జగనన్న సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నట్లు వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలనే ఉద్దేశంతో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.50వేలు, 2వ బహుమతి రూ.30 వేలు, 3వ బహుమతి రూ.20 వేలు, 4వ బహుమతి రూ.20 వేలు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గ స్థాయిలో ప్రతి ఒక్కరు ఈ సంక్రాంతి సంబరాల కబడ్డీ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## పట్టు పరిశ్రమతో అధిక దిగుబడులు

- రైతులు మల్బరీ తోటల యాజమాన్యం పద్ధతులను పాటించాలి
- రసాయనిక మందుల వినియోగాన్ని తగ్గించాలి
- ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి
- పట్టు పరిశ్రమపై రైతులకు సాంకేతిక పరిజ్ఞానం
- పట్టు శాస్త్రవేత్తలు డాక్టర్ సి రమేష్ , డావ్యర్ జె. సీతారాములు

**పొందూరు, జనవరి 9(వార్త):** పట్టు పరిశ్రమ చేపట్టే రైతులు తప్పనిసరిగా అధిక దిగుబడులు తెచ్చే వంగడాలను ఎంపిక చేసుకుని మల్బరీ తోటల యాజమాన్య పద్ధతులను, సస్య రక్షణ చర్యలను సకాలంలో చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని పట్టు శాస్త్రవేత్తలు డాక్టర్ సి రమేష్, జె. సీతారాములు తెలిపారు. పొందూరు మండలం మల్కాం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పట్టు పరిశోధన మండలి హిందూపురం శాస్త్రవేత్తలు రైతులకు పట్టు పరిశ్రమపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నూతన సాంకేతిక పద్ధతులను వివరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మల్బరీ తోటల పెంపకంలో రసాయనిక ,పురుగుల మందు వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవస్థాయ పద్ధతులను అవలంభించడం ద్వారా పంటనష్టం వాటిల్లకుండా పూర్తిస్థాయి దిగుబడులు పొందవచ్చునని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ పట్టు పురుగులను ప్రత్యేక వాతావరణంలో అత్యంత శ్రద్ధతో పెంచాలని,తద్వారా రోగాల బారిన పడకుండా ఉంటాయని తెలిపారు. ఈ క్రమంలో రైతులు తమ రేగింగ్ షెడ్ లను పంట ప్రారంభించే ముందు ,పంట పూర్తి అయిన తరువాత 5 శాతం బ్లీచింగ్ , సన్నపు ద్రావణం తో పూర్తిగా శుభ్రపరచాలన్నారు. షెడ్ నందు ఉష్ణోగ్రతలు , తేమశాతం నిర్దేశించిన ప్రకారం ఉండాలని సూచించారు. అనంతరం మలకాం గ్రామానికి చెందిన కె అప్పలనాయుడు, రాపాక గ్రామానికి చెందిన కె నరేష్ అనే రైతులు తమ పట్టు పంట చివరి దశలో పట్టు గూళ్ళు అల్లె సమయంలో చంద్రికలు మీదకు మార్చిన తరువాత పట్టు గూళ్ళు అల్లడం లేదని తమ సమస్యను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువచ్చి ఇందుకు తగిన పరిష్కారాన్ని సూచించాలని కోరారు. దీనికి స్పందించిన డాక్టర్ రమేష్ పలు సూచనలు అందజేశారు. పట్టు పురుగులు రేగింగ్ సమయాలలో మల్బరీ తోటలకు గాని, రేగింగ్ షెడ్ లోపల గాని క్రిమిసంహారక మందులు వాడరాదని సూచించారు. ఇవి పెంచే పరిసర ప్రాంతాల రైతులు తమ పంటలకు గాఢత కలిగిన క్రిమిసంహారక మందులు వాడటం వలన గూళ్ళు అల్లకుండా ఉంటాయని, కాబట్టి పట్టు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్లు అనిత, కిరణ్మయి, జిల్లా పట్టు పరిశ్రమల అధికారి టి.రాజేంద్రప్రసాద్ , పొందూరు ఎంపిడిఓ ఎం.మన్మథరావు, ఏ.పి.ఓ పైల శ్రీనివాసరావు, రైతులు , వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### స్వామి వివేకానంద జయంతిని..

## జయప్రదం చేయండి

**శ్రీకాకుళం, జనవరి 9(వార్త):** స్వామి వివేకానంద జయంతిని ప్రతి ఏటా జాతీయ యువజన దినోత్సవంగా జనవరి 12న నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 9.30 గంటలకు సూర్యమహల్ జంక్షన్లో గల స్వామి వివేకానంద కాంస్య విగ్రహం ప్రాంగణంలో యువజనోత్సవం నిర్వహిస్తామని నిర్వాహకులు జామి భీమశంకర్ తెలిపారు. గురువారం ఆయన శ్రీకాకుళంలో విలేఖరులతో మాట్లాడారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు విశిష్ట అతిథిగా పాల్గొంటారని, శాసనసభ్యులు గొండు శంకరరావు, కూన రవికుమార్, ఇతర శాసనసభ్యులు పాల్గొంటారన్నారు జిల్లా కలెక్టర్, ఎన్వైకే కోఆర్డినేటర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులు విచ్చేస్తారని తెలిపారు. శ్రీకాకుళం పట్టణ యువత, విద్యార్థులు అధ్యాపకులు, ఎన్జీవో కార్యకర్తలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ ఉత్సవానికి విచ్చేయాలని కోరారు. పట్టణ ప్రజానీకం ఉత్సాహంతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విన్నవించారు.



# డబారిసింగి వద్ద గిరిజన విద్యాలయం

- -స్థల పరిశీలన చేసిన అధికారులు
- -ఎకరా 20సెంట్లలో భవన సముదాయ నిర్మాణాలు

**మందస, జనవరి 9(వార్త):** మందస మండలంలోని డబారిసింగి వద్ద గిరిజన విద్యాలయం నిర్మాణానికి సన్నహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఉత్తర్వులు జారీ కాగా, అధికారులు మరింత వేగవంతం చేశారు.

ప్రధాన మంత్రి జన్జతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం-జన్మన్) పథకం కింద ఇప్పటికే రూ.2.30కోట్లు విద్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ముందుగా 50 మంది గిరిజన విద్యార్థులతో భవన సముదాయం, వసతిగృహాలను ఒక ఎకరా 20సెంట్ల స్థలంలో నిర్మించనున్నారు. సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష ఏఎల్సీఓ జనార్దన, మందస మండల విద్యాశాఖాధికారి మఠ్రిపాటి లక్ష్మణరావు, సైట్ ఇంజనీర్ బెనర్జీ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. గిరిజన విద్యాలయం నిర్మాణ సాధ్యాసాధ్యాల నివేదికలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని వారు తెలిపారు. కాగా, విద్యాలయం నిర్మాణంతో ఈ ప్రాంతానికి ఎంతో గుర్తింపు వస్తుందని గిరిజనులు భావిస్తున్నారు. భవిష్యత్ గిరిజన విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొంటున్నారు. గిరిజన పాఠశాల నిర్మాణంతో గిరిజనులకు మేలు కలుగుతుందని అధికారులు చెప్పారు.



# కిశోర వికాసం శిక్షణకు అంగన్‌వాడీల గైర్హాజరుపై ఎంపీపీ ఆగ్రహం






**వంగర, జనవరి 9(వార్త):** కిశోర వికాసం శిక్షణ తరగతులకు పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, వీఆర్వోలు తదితరులు గైర్హాజరుపై ఎంపీపీ సురేష్ ముఖర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం ఈ శిక్షణ తరగతులు మండల సమావేశ మందిరంలో ఏర్పాటుచేశారు. ముఖ్య అతిదిగా పాల్గొన్న ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ మాట్లాడుతూ, ఈ శిక్షణకు సిబ్బంది 50 శాతం కూడా హాజరు కాకుంటే ఈ కార్యక్రమ లక్ష్యం నెరవేరదన్నారు. 69 మందికి 15 మంది హాజరైతే కమిటీలు ఎలా ఏర్పాటు చేస్తారని అధికారులను ప్రశ్నించారు. శిక్షణ మళ్లీ ఏర్పాటు చేయాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్ రజనీ దుర్గను ఆయన కోరారు. ఈ తరగతుల్లో ఎంపీపీతో సహా డీఎల్‌డీఓ హేమసుందరరావు పలు సూచనలు చేశారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలని కోరారు. గ్రామాల్లో గ్రూపులను ఏర్పాటు చేసి రిసోర్స్ గ్రూపుల ద్వారా విలేజ్ రిసోర్స్ గ్రూప్‌లు శిక్షణ ఇవ్వాలని సూచించారు. బాలికలలకు విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రుతుక్రమ పరిశుభ్రత, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, ఆత్మరక్షణ, వృత్తి విద్య, జీవనోపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలన్నారు.

కార్యక్రమంలో ఎంపిడిఓ త్రినాథ రావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వీఆర్వోలు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి వినీత్ విద్యాసంస్థలో సంక్రాంతి సంబరాలు



**వజ్రపుకొత్తూరు/ సంతబొమ్మాళి, జనవరి 9(వార్త):** వజ్రపుకొత్తూరు మండలం పూండి సాయి వినీత్ విద్యాసంస్థలో గురువారం సంక్రాంతి సంబరాలు భారీ ఎత్తున నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జడ్పీ వైస్ చైర్మన్ పాలిన శ్రావణి శ్రీనివాస్, గోవిందపురం సర్పంచ్ పాలిన రమ్య చిరంజీవి, పెద్ద మురహరిపురం సర్పంచ్ గోరకల వసంతస్వామి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వర రావు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచీకరణ పెరిగిన సాంకేతిక యుగంలో మన సంస్కృతి సంప్రదాయాలు మర్చిపోతున్నామన్నారు. సాయివినీత్ విద్యాసంస్థలు వీటిని గుర్తు చేసి భవిష్యత్తు తరాలకు తెలియజేస్తున్నాయని కొనియాడారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టత, మన సంస్కృతి, సంప్రదాయాల ప్రత్యేకతలను వివరించారు. భోగి మంటలు, గాలిపటాలు ఎగరవేయుట, గంగిరెద్దు ఆట, డూ.. డూ.. బసవన్న, చిన్నారులకు భోగి పళ్ళు, తప్పెటగుళ్ళు, బొమ్మల కొలువు పండగ, ముగ్గుల పోటీలు వాటి కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందించారు. విద్యార్థులంతా సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేశారు. విందు భోజన అనంతరం విద్యార్థులచే ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి విశిష్టత భావితరాలకు తెలియజేసేందుకు ఈ వేడుకలు నిర్వహించినట్లు సాయి వినీత్ విద్య సంస్థల మేనేజ్మెంట్ తెలిపారు. కార్యక్రమంలో సాయి వినీత్ విద్యాసంస్థల ఫౌండర్స్ డాక్టర్ చాపర కోదండరావు, డాక్టర్ కొత్తకోట లీల, డైరెక్టర్స్ డాక్టర్ చాపర సాయి వినీత్, డాక్టర్ ముళ్ళపూడి పూజిత దేవి, మేనేజ్మెంట్ అండ్ స్టాఫ్, స్కూల్, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, డైట్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలి

**శ్రీకాకుళం, జనవరి 9(వార్త):** క్రైస్తవుల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని డా.గంజి ఆర్ ఎజ్రా, బింకం బర్నబాస్, పాస్టర్ కెవి సాల్మన్ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌ను కోరారు. కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో జిల్లా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ కలిసి క్రైస్తవులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆయనకు వినతి పత్రం అందజేశారు. క్రైస్తవులకు ప్రతీ మండలంలో స్మశానవాటిక నిర్మించాలని, ఎస్సీలు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే బీసీ'సి' ధ్రువపత్రాన్ని మంజూరు చేయాలని తహసీల్దార్లకు అధికారాలు ఇవ్వాలని కోరారు. ఇటీవల రిమ్స్‌లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన వారిపై దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానన్నారు. అనంతరం 2025 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా క్రిష్టియన్ జాయింట్ కన్వీనర్స్ రెవ ఓంపూరు రమేష్, రెవరాడ విజయ కుమార్, జి.శామ్యూల్ ఆరుణు కిరణ్, పాస్టర్ రెవ జార్జి ముల్లర్, టి.పీటర్, రెవ ఎ.ఇమాన్యుయేల్, పాస్టర్ యన్ శ్రీనివాసనాయక్, పాస్టర్ ప్రవీణ్‌జోయ్, పాస్టర్ మోజెస్ పాల్గొన్నారు



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మ్యాక్సీ వ్యాన్ ఢీకొని ఒకరి మృతి



**పాతపట్నం, జనవరి 9(వార్త):** సారవకోట నుంచి పాతపట్నం వైపు స్కూటీపై వస్తున్న పాతపట్నం మండలం చాకపల్లి గ్రామానికి చెందిన మారెడ్ల కృష్ణారావుకు కొరసవాడ గ్రామ సమీపంలో పాతపట్నం నుంచి సారవకోట వైపు వెళ్తున్న మ్యాక్సీ లగేజ్ వెహికల్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య నీలవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, కోటబొమ్మాళి మండలం చిన్న బమ్మిడి గ్రామానికి చెందిన డ్రైవర్ పఠాన్ రంజాన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఇన్‌చార్జి ఎస్ఐ పిన్నింటి రమేష్ బాబు తెలిపారు పోస్ట్‌మార్టం కోసం మృతదేహాన్ని పాతపట్నం సీహెచ్‌సీకి తరలించామన్నారు.



### కొత్తపల్లి జెడ్పీ హెచ్ఎస్‌లో

**మందస, జనవరి 9(వార్త):** మందస మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ఎస్.గణేశ్వరరావు ఆధ్వర్యంలో సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ సంబరాలు నిర్వహించారు. ఈ నెల 10 నుంచి పాఠశాలలకు సంక్రాతి సెలవులు కావడంతో ఈ రోజు సదరు కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఆధ్వర్యంలో ముందస్తుగా నిర్వహించారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి పి.సాయిరాం హరిదాసు వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నాడు. పాఠశాల విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులు వేసుకొని, పాఠశాలలో వేసిన భోగిమంట చుట్టూ నృత్యం చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.భీమారావు, ఎం.లక్ష్మణరావు, ఎస్.కిరణ్ కుమార్, ఎస్.అబ్రహం, పి.రాంబాబు, ఎం.చిత్రసేను, ఎం.దామోదరం, జి.గోపాలకృష్ణ, బి.రమేష్, ఎస్.హారిక, అంగన్వాడీ సిబ్బంది వై.పార్వతి, టి.జ్యోతి, ఆయాలు కృష్ణవేణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### సూర్యోదయలో ..

**మందస, జనవరి 9(వార్త):** భోగి మంటలు.. హరిదాసు సామరాగ సంకీర్తనలు.. చిన్నారుల సంప్రదాయ వస్త్రధారణ.. కలగలిపి సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. మందస పట్టణంలోని సూర్యోదయ స్కూల్ ఈ వేడుకలకు వేదికగా మారింది. సూర్యోదయ స్కూల్ డైరక్టర్ మోణంగి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సంస్కృతి, సంప్రదాయాలతో సంక్రాంతి వేడుకలు వైభవంగా జరిగాయి. స్కూలును మామిడితోరణాలతో , అరటి చెట్టులతో మరియు చెరుకు గడలతో అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలతో అలకరించి తదుపరి గంగిరెద్దు, హరిదాసుల వేషధారణతో పిల్లలు టీచర్స్ చాలా చక్కగా ప్రదర్శించి పిల్లలపైన భోగి పళ్ళు వేశారు. ఆటపాటలతో వేషధారణతో, భోగి మంటలు చేసి పాలు పొంగించి పాయసం చేసి, విద్యార్థులకు పంచి పెట్టారు. ఆటపాటల్లో థింసానృత్యం మరింత ఆకర్షణీయంగా పిల్లలు చేశారు. పిల్లలకు భోగి, సంక్రాంతి, కనుమ పండగల గురించి వివరంగా తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ మోణంగి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ పిల్లి లోకేశ్వంరావు, ధర్మారావు, కాళీచరణ్, తులసీదాస్, రాజారావు, ధనరాజ్, అశ్విని, మంజు తదితరులు పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

**పలాస, జనవరి 9(వార్త):** సనాతన సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ కుత్తుమ లక్ష్మణ్ అన్నారు. శ్రీ సత్య సాయి విద్యావిహార్ రామకృష్ణపురంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకి భోగిపండ్లు పోయుట, భోగి మంట, పొంగలి తయారు, గంగిరెద్దుల నృత్యం, అంటిక్ షో -అతి పురాతన వస్తూ ప్రదర్శన, రంగవల్లి పోటీలు, విద్యార్థిని విద్యార్థులచే సనాతన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు మొదలగు కార్యక్రమాలు అందరిని ఎంతగానో ఆకట్టుకొన్నాయు. కార్యక్రమంలో గురుదాసుపురం సర్పంచ్ కుత్తమ రూపవతి, ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, ఉప అధ్యక్షులు తాళాసు శ్రీను, కార్యదర్శి, మల్లా శరత్ బాబు, లింగరాజు, ఉపాధ్యాయులు మురళి, అనుదీప్, సాంబమూర్తి, గీతానంద్, జయదేవ్, మౌనికా, దాలేటి, లావణ్య క్రిష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, పలాస కన్వీనర్ జగదీష్, జిల్లా నలుమూలల నుంచి సత్యసాయిభక్తులు పాల్గొన్నారు.



### మదర్‌థెరిస్సా విద్యాలయంలో ..




**పలాస, జనవరి 9(వార్త):** పలాస -కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల మదర్ థెరిస్సా విద్యాలయంలో ప్రిన్సిపాల్ వజ్జ గంగాభవాని ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థులకు ముగ్గులు, గాలిపటాల పోటీలు నిర్వహించారు. గంగిరెడ్ల సందడి మొదలగు కార్యక్రమాలు చేశారు. ఈ సంక్రాంతి సంబరాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పలాస,జనవరి 9(వార్త):** సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీ రమణ అన్నారు. గురువారం విద్యార్థులతో ముగ్గుల పోటీలు నిర్వహించి పలాస మండలంలోని, బ్రాహ్మణతర్లా - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో.. ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భోగిమంటలు, భోగి పళ్లు, సంప్రదాయ వస్త్రధారణ, కోలాటం, జానపద నృత్య సాంస్కృతిక ప్రదర్శనలు, అందర్నీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయ సిబ్బంది. ఈశ్వరరావు, మధు బాబు, రమేష్, కొయ్యల శ్రీనివాసరావు, సుధాకుమారి, పద్మలోచనం, జనార్ధనరావు, పద్మ, చంద్రశేఖర్, శివ ప్రసాద్, యామిని, మెహర్ సుధా, కిషోర్, రజనికుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, కృష్ణవేణి, చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, మధుసూదన్, రవి తేజ, కోటేశ్వరరావు, తులసీరాణి పాల్గొన్నారు.



### వంగర హైస్కూల్లో..

**వంగర, జనవరి 9(వార్త):** వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు ముద్దాడ రమణమ్మ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు భోగి మంటలు వేసి సందడి చేశారు. విద్యార్థులు వేసిన కోలాటం, చెక్కభజన, సంప్రదాయ నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. విద్యార్థులు ఆనందంతో పతంగులు ఎగరవేశారు. పాఠశాలలోని విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వంగర మాస్టర్ మైండ్స్ హై స్కూల్లో పాఠశాల డైరెక్టర్ కడగల పారి నాయుడు, ప్రిన్సిపల్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిపారు. భోగి మంటలు వేసి సంక్రాంతి యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.

వంగర ఎంపీపీ ఎస్ పాఠశాలలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఎంఈవోలు వై.దుర్గారావు, పి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులలో పాఠశాలకు హాజరు కావడం పలువురిని ఆకర్షించింది.





**ఇచ్ఛాపురం, జనవరి 9(వార్త):** జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి వేడుకలు పాఠశాల కార్యదర్శి, కార్యనిర్వహణాధికారి జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా పాఠశాలను అందంగా, తెలుగుదనం ఉట్టిపడేలా సుందరంగా అలంకరించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఉపాధ్యాయులు రాంప్రసాద్ మాస్టారు హాజరయ్యారు. ముందుగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంక్రాంతి వేడుకల ప్రదర్శనశాలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల మైదానంలో చిన్నారులకు సాంప్రదాయ భోగి పళ్ళు పోసే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంక్రాంతి పాయాసాన్ని వండించి పొంగించారు. సంక్రాంతి పాటలకు పలువురు చిన్నారులు నృత్యాలు చేశారు. పలువురు చిన్నారులు హరిదాసు వేషంలో,గోదాదేవి వేషాలలో అలరించారు. సుమారు వందమందికి పైగా విద్యార్థినిలు సంప్రదాయ లంగా వోణి, చీర వస్త్రధారణలతో, బాలురు పంచ, దోవతి కండువాతో హాజరై వేడుకలకు వన్నె తెచ్చారు. విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించగా 21 జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయి. అద్భుతమైన ముగ్గులతో చిన్నారులు మైదానాన్ని రంగుల మయం చేశారు.మైదానంలో భోగి మంటలు వేశారు. భోగి మంటల చుట్టూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల నడుమ సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ట్రస్టీ రమణ మూర్తి, ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిణి సయ్యదాసుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలిం ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546